క్లుప్తంగా

మున్సిపల్ ఆర్ఐగా శివరాంరెడ్డి

నల్లగొండ టూటౌన్: నల్లగొండ మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా శివరాంరెడ్డిని నియమిస్తూ డీఎంఏ ఉత్తర్వులు జారీ చేసింది. భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న శివరాంరెడ్డి బదిలీపై వచ్చి శుక్రవారం ఇక్కడ ఆర్ఐగా బాధ్యతలు స్వీకరించారు.

బాధ్యతల స్వీకరణ

మర్రిగూడ : మండలంలోని దామెరభీమనపల్లి హైస్కూల్‌లోని ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న బిట్టు శ్రీనివాస్ శుక్రవారం ఇన్‌చార్జ్ ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు ఆయనను ఘనంగా సన్మానించారు.
కట్టంగూర్ : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు అంబటి అంజయ్య కట్టంగూర్ మండల ఇన్‌చార్జ్ ఎంఈఓగా నియమితులయ్యారు. శుక్రవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు.
నాంపల్లి : మండలంలోని పస్నూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న మల్లికార్జున శుక్రవారం ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఎంఈఓను ఘనంగా సన్మానించారు.

ఎంఈఓకు సన్మానం

చిట్యాల: యూ డైస్ ప్లస్‌లో విద్యార్థుల పూర్తి వివరాలు ఎలాంటి తప్పులు లేకుండా చేయాలని ఉపాధ్యాయులకు చిట్యాల ఇన్‌చార్జ్ ఎంఈఓ పానుగోతు సైదానాయక్ సూచించారు. చిట్యాల ఎంఈఓ కార్యాలయంలో శుక్రవారం ఆయన ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల ఉపాధ్యాయులు ఆయనను సత్కరించారు.

కలెక్టర్‌కు వినతి

నల్లగొండ టూటౌన్ : ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రైతులందరికీ రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయాలని కోరుతూ బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు శుక్రవారం కలెక్టర్ నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. రైతుభరోసా కింద వెంటనే ఎకరాకు రూ.15 వేలు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేత గోలి మధుసూదన్‌రెడ్డి, గడ్డం వెంకట్‌రెడ్డి, నవీన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

డ్రాయింగ్ పోటీలు

నకిరేకల్ : స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా నకిరేకల్‌లోని జెడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం స్వచ్ఛ ప్రతిజ్ఞ, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలయ్య, హెచ్ఎం రాముల

నూతన కార్యవర్గం నియామకం

చిట్యాల: ధర్మ సమాజ్ పార్టీ చిట్యాల మండల కన్వీనర్‌గా మండలంలోని పిట్టంపల్లి గ్రామానికి చెందిన మేడి రాజేష్‌కుమార్ నియమితులయ్యారు. శుక్రవారం చిట్యాలలో జరిగిన ధర్మ సమాజ్ పార్టీ సమావేశంలో రాజేష్‌కుమార్‌కు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తలారి రాంబాబు నియామక పత్రం అందజేశారు. మండల కో కన్వీనర్లుగా మంకాల రాకేష్, వడ్డేపల్లి నరేష్, కోశాధికారిగా చింతకింది మహేష్, మండల కమిటీ సభ్యులుగా ఆర్.నరేష్, మేడి ప్రేమ్, నందిపాటి శివకుమార్‌లను నియమితులయ్యారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కో కన్వీనర్ యాతాకుల వెంకన్న పాల్గొన్నారు.
చండూరు : చేనేత కార్మిక సంఘం చండూరు పట్టణ నూతన కమిటీని శుక్రవారం చండూరులో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా తిరందాసు శ్రీనివాసులు, అధ్యక్షుడిగా రాపోలు వెంకటేశం, ఉపాధ్యక్షులుగా జూలూరు వెంకటేశం, బొల్ల జనార్దన్, ప్రధాన కార్యదర్శిగా దుస్స గణేష్, సహాయ కార్యదర్శులుగా కర్నాటి శ్రీనివాస్, గుర్రం రాము, కోశాధికారిగా వర్కాల విజయ్‌కుమార్ ప్రచార కార్యదర్శిగా సంగెపు మల్లేష్, కార్యవర్గ సభ్యులుగా చెరుపల్లి రాఘవేంద్ర, నారాయణ, గణేశ్, యాదగిరి, ఉమేష్, పవన్‌కుమార్, మల్లేష్, రాపోలు శ్రీను ఎన్నికయ్యారు. అనంతరం కమిటీ సభ్యులు మార్కేండేయ ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు.

ఆర్థికసాయం అందజేత

శాలిగౌరారం : మండలంలోని జాలోనిగూడెం గ్రామానికి చెందిన కడారి లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం లింగయ్య చిత్రపటానికి బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో పూలమాల వేసి బాధిత కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు జమ్ము రమేష్, నియోజకవర్గ కన్వీనర్ కాపా రవి, కొండ్రెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, కర్నాటి సైదులు, చీమల శంకర్, యాదగిరి, ఉపేందర్, రాములు, గణేశ్, నరేష్, శ్యాంసుందర్‌రెడ్డి, జానీ ఉన్నారు.

చెరువులు, కుంటలు నింపాలి

తిప్పర్తి : డిస్ట్రిబ్యూటరీ కాలువల ద్వారా చెరువులు కుంటలను నింపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం తిప్పర్తి మండల పరిధిలోని కాలువలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని కోటప్ప మత్తడి పూర్తి చేసినట్లయితే వందల ఎకరాలు సాగులోకి వస్తాయన్నారు.
శాంతిని కోరుకునేది కమ్యూనిస్టులే
ప్రపంచ శాంతిని కోరుకునేది కమ్యూనిస్టులు మాత్రమేనని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తిప్పర్తి మండలంలోని దుప్పలపల్లి, అంతయ్యగూడం, గొల్లగూడం గ్రామాల సీపీఎం మహాసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.

కొండా లక్ష్మణ్ జీవితం ఆదర్శనీయం

నల్లగొండ: కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం నేటి సమాజానికి ఆదర్శణీయమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర అన్నారు. శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా నల్లగొండలోని ఆయన విగ్రహానికి అదనపు కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, బీసీ సంఘం, పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు. అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజీపై తడక యాదగిరి రచించిన పుస్తకాన్ని విడుదల చేశారు. అదేవిధంగా కలెక్టరేట్‌లో నిర్వహించిన కొండా లక్ష్మణ్ జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ పాల్గొని కొండా లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ అందరికీ ఆదర్శం

నల్లగొండ: కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం అందరికీ ఆదర్శమని చేనేత పారిశ్రామిక సంక్షేమ నిధి జిల్లా కార్యదర్శి రాపోలు దత్త గణేశ్ అన్నారు. శుక్రవారం కొండా లక్ష్మణ్ జయంతి సందర్భంగా వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న చేనేత పారిశ్రామిక సంక్షేమ నిధి భవన్‌లో బాపూజీ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు పొట్టబత్తుల సత్యనారాయణ, జెల్ల భిక్షం, పెండెం ధనుంజయ, గంజి రాజేందర్, స్వామి, షేర్‌పల్లి ప్రకాష్, కౌన్సిలర్ గణేశ్, రాపోలు అనంత్ తదితరులు పాల్గొన్నారు.

పోపా ఆధ్వర్యంలో..

రామగిరి(నల్లగొండ): పద్మశాలి అఫీషియల్స్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (పోపా) ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని ఎస్పీటీ మార్కెట్‌లో గల పోపా కార్యాలయంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోపా అధ్యక్షుడు రావిరాల నర్సయ్య, ప్రొఫెసర్ రుద్ర సాయి బాబా, పోపా ప్రధాన కార్యదర్శి గూడ వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, పాపని వెంకటేశ్వర్లు, మద్దూరి శ్రీహరి, జెల్లా పుల్లయ్య, రాపోలు వెంకటేశం, పున్నమి అంజయ్య, పున్న రవీందర్, చండికేశ్వర్, మసన శ్రీనివాసులు, గంజి రాజేందర్, కర్నాటి సత్య, రమణ, రాంప్రసాద్, భీమనపలి దుర్గయ్య, సూరేపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండటౌన్: కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా శుక్రవారం నల్లగొండలో ఆయన విగ్రహానికి బీసీ సంఘం ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మిర్యాల యాదగిరి, సిరిప్రోలు వెంకటపతి, దుడుకు లక్ష్మీనారాయణ, చిలువేరు చంద్రయ్య పాల్గొన్నారు.

నల్లగొండ టూటౌన్ : తెలంగాణ తొలితరం ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి శుక్రవారం పూలమాల వేసి నివాళులర్పించారు. బోనగిరి దేవేందర్, మిర్యాల యాదగిరి, చెరుపల్లి జయప్రకాష్, పెండెం ధనుంజయ్, వేణు, వనం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్: కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని శుక్రవారం నల్లగొండ ఆర్టీసీ డిపోలో ఘనంగా నిర్వహించారు. డిపో సూపరింటెండెంట్ మహేశ్వరి, అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్ పాల్గొన్నారు.

పోలీస్ కార్యాలయంలో..

కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా బాపూజీ చిత్రపటానికి జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఎస్పీ డీఎస్పీ రమేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్బీ సీఐ రాఘవరావు, ఆర్ఐ సంతోష్, షబ్బీర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎంజీయూలో..

కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో శుక్రవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి రిటైర్డు ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, యూనివర్సిటీ అధ్యాపకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. కొప్పుల అంజిరెడ్డి, రమేష్, ఎంవీఎస్.రెడ్డి, లక్ష్మీప్రభ, శేఖర్ పాల్గొన్నారు.

బెటాలియన్‌లో..

కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా అన్నెపర్తి బెటాలియన్‌లో శుక్రవారం ఆయన చిత్రపటానికి బెటాలియన్ కమాండెంట్ ఎస్‌వీఎస్. శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అదనపు కమాండెంట్ జయరాజు, అసిస్టెంట్ కమాండెంట్ ఆంజనేయరెడ్డి, వైద్యాధికారి షర్మిలాదేవి, సైదులు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను నకిరేకల్‌లోని పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జరుపుకున్నారు. సంఘం అధ్యక్షుడు మూడుదుడ్ల కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు సాముల గౌరయ్య, చిట్టిప్రోలు శివలింగం, ప్రధాన కార్యదర్శి బోనగిరి యాదగిరి, గడ్డం ఉపేందర్, నరేందర్, నర్సయ్య, శ్రవణ్‌కుమార్, రావిరాల నర్సింహ, పెండెం గణేశ్, తిరుమలేష్, పెండెం యాదగిరి, శ్రీరంగం, సుంకి యాదగిరి, ముడుదుడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: భక్త మార్కెండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చిట్యాలలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి నిర్వహించారు. అదేవిధంగా పెద్దకాపర్తిలో కొండా లక్ష్మణ్ జయంతిని నిర్వహించారు. చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, మాజీ సర్పంచ్ జిట్ట నగేష్, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, రుద్రవరం పద్మ యాదయ్య, కుకుడాల గోవర్దన్, జెల్లా మనోహర్, గంజి వెంకటేశం, జెల్లా సత్తయ్య, వీరయ్య, సుదర్శన్, అంజయ్య, వరలక్ష్మీ, రమేష్, చేపూరి శ్రీనివాస్, గంజి కృష్ణయ్య, లక్ష్మయ్య, ప్రకాష్, గణేష్‌మాదిగ, శిశుపాల్‌రెడ్డి, జలంధర్‌రెడ్డి, లింగస్వామి, చంద్రమౌళి, విష్ణు, గంజి శ్రీను, మల్లేష్, రాజు పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి శుక్రవారం ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఇన్‌చార్జ్ ఎంపీఓ చింతమల్ల చలపతి, పీఆర్ ఏఈ జమీల్ అహ్మద్, ఎం సులోచన, ఏపీఎం కస్పరాజు సైదులు, వాణీ, శంకర్, శ్రీధర్, పోలగోని లింగస్వామి, శేఖర్, ఇందిర, మల్లీశ్వరి పాల్గొన్నారు.

శాలిగౌరారం : కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ చిత్రపటానికి ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీఓ పద్మ, సూపరింటెండెంట్ సుందరయ్య, ఏపీఓ జంగమ్మ, సిబ్బంది ఉన్నారు.

మర్రిగూడ : మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలతోపాటు యువజన సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి నిర్వహించారు. తహసీల్దార్ బక్క శ్రీనివాసులు, ఎంపీడీఓ జి.చినమునయ్య, డీటీ జూటూరు తారకరామన్, సూపరింటెండెంట్ యాకుబ్, కార్యాలయ సిబ్బంది రమేష్, మధు, వెంకటేష్, ప్రభాకర్, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.


నల్లగొండ టూటౌన్ : కొండా లక్ష్మణ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల


నల్లగొండ రూరల్: కొండా లక్ష్మణ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బెటాలియన్ కమాండెంట్


రామగిరి(నల్లగొండ): కొండా లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న 'పోపా' సభ్యులు


నల్లగొండ: కొండా లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు


నల్లగొండ రూరల్: కొండా లక్ష్మణ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పోలీస్ అధికారులు


నల్లగొండ రూరల్: నివాళులర్పిస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు


నల్లగొండటౌన్: కొండా లక్ష్మణ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీసీ సంఘం నాయకులు


నల్లగొండ రూరల్: ఎంజీ యూనివర్సిటీలో నివాళులర్పిస్తున్న చొల్లేటి ప్రభాకర్, అధ్యాపకులు


చిట్యాల : కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న మున్సిపల్ చైర్మన్


కట్టంగూర్ : లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు


మర్రిగూడ : ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ చినమునయ్య


శాలిగౌరారం : లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి

దరఖాస్తుల ఆహ్వానం

కేతేపల్లి: మండలంలోని ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఎకనామిక్స్ లెక్చరర్ పోస్టుకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ మమత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాత్కాలిక ప్రాతిపదికన ఎంపిక చేసే ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకునే వారు ఎంఏ ఎకనామిక్స్‌తో పాటు బీఈడీ పూర్తి చేసి ఉండాలన్నారు. ఆసక్తి గల వారు ఈ నెల 30న తమ వెంట ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకుని పాఠశాలలో నిర్వహించే ఇంటర్వ్యూ, డెమోకు హాజరుకావాలని కోరారు.
మర్రిగూడ : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పీజీటీ మ్యాథ్స్ పోస్టుకు తాత్కాలిక పద్ధతిలో బోధించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.శివస్వరూపరాణి శుక్రవారం తెలిపారు. ఎంఎస్సీ మాథ్స్ బీఈడీని ఆంగ్ల మాధ్యమంలో పూర్తి చేసిన అభ్యర్థులు మూడు సంవత్సరాల అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన వారు మంగళవారం పాఠశాలలో నిర్వహించే డెమోకు సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు.

ఘనంగా పర్యాటక దినోత్సవం

నకిరేకల్ : యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో నకిరేకల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని జరుపుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బెల్లి యాదయ్య, అధ్యాపకులు నాగు, హరిత, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్, శంకర్, నర్సింహాచారి, శివశంకర్, శ్రీను, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

డెస్క్ బెంచీలు అందజేత

చిట్యాల: మండలంలోని నేరడ గ్రామం ఎస్సీ కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు లయన్స్ క్లబ్ నల్లగొండలోని స్నేహ క్లబ్ సభ్యుల ఆర్థిక సహకారంతో ఐదు డెస్క్ బెంచీలను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ పానుగోతు సైదానాయక్, హెచ్ఎం శరత్, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ ప్రసాద్, ప్రదీప్‌రెడ్డి, పద్మ, చంద్రవతి, విజయలక్ష్మీ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

తహసీల్దార్ ఎదుట బైండోవర్

మర్రిగూడ : బెల్ట్ దుకాణాలు నిర్వహిస్తే జరిమానా విధిస్తామని తహసీల్దార్ బక్క శ్రీనివాసులు అన్నారు. మండలంలోని కొందూరుకు చెందిన వెంకటయ్య గ్రామంలో బెల్ట్ దుకాణాన్ని నిర్వహిస్తుండగా పోలీసులు తహసీల్దార్ ఎదుట శుక్రవారం బైండోవర్ చేశారు. ఇక నుంచి బెల్ట్ నిర్వహిస్తే లక్ష రూపాయల జరిమానా, లేదా జైలు శిక్ష ఉంటుందని వెంకటయ్యను తహసీల్దార్ హెచ్చరించారు. పోలీసు సిబ్బంది యాదగిరి ఉన్నారు.

'జమిలి' ఆలోచన సరికాదు

కేతేపల్లి: జమిలి ఎన్నికల ఆలోచనను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల డిమాండ్ చేశారు. శుక్రవారం కేతేపల్లిలో నిర్వహించిన సీపీఎం మండల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చినవెంకులు, మండల కార్యదర్శి సీహెచ్.లూర్దుమారయ్య, ఎల్.రాజు, కోట లింగయ్య, గుండగాని శ్రీను, సత్తయ్య, గోలి ఎల్లయ్య, సొడయ్య పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

• మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిరుమర్తి మాట్లాడుతూ షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసేదాకా నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, దోసపాటి విష్ణు, మేకల రాజిరెడ్డి, చిరుమర్తి యాదయ్య, పుల్లెంల ముత్తయ్య, దుబ్బాక శ్రీధర్, మల్గ బాలకృష్ణ, యానాల అశోక్‌రెడ్డి, ఉపేందర్, కుమార్, వాజిద్, రామకృష్ణ, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ధర్నాలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన


నల్లగొండ క్రైం: ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ రాజు

నల్లగొండ క్రైం: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవని ట్రాఫిక్ సీఐ రాజు అన్నారు. శుక్రవారం క్లాక్‌టవర్ సెంటర్‌లో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడి వద్ద వాహనానికి సంబంధించిన ఆర్సీ, లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలు ఉండాలన్నారు. అన్ని ఆధారాలు ఉన్న ఆటో డ్రైవర్లకు రూ. 500 నగదు అందజేసి అభినందించారు.

నాంపల్లిలో..

నాంపల్లి : ఆటోలకు ఇన్సూరెన్స్ ఉండాలని స్థానిక ఎస్ఐ శోభన్‌బాబు అన్నారు. నాంపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో ఆటో డ్రైవర్లకు శుక్రవారం ట్రాఫిక్ నిబంధనలపై ఆయన అవగాహన కల్పించారు. ఒక ఆటోలో ఏడుగురికి మించి ఎక్కించరాదని సూచించారు.

తుంగతుర్తిలో ఉచిత వైద్యశిబిరం

కేతేపల్లి: మండలంలోని తుంగతుర్తి గ్రామంలో శుక్రవారం బ్లెస్సింగ్ ప్రేయర్ మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో ఆశ్రయ హ్యాండ్ ఆఫ్ హోప్ సహకారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా 450 మందికి వైద్యులు బీపీ, షుగర్, ఈసీజీ, కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైనవారికి ఉచితంగా మందులు, కంటి అద్దాలు అందజేశారు. కార్యక్రమంలో మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు జీవ ప్రకాశం బల్లెం, జయరాజు, పాస్టర్లు దేవభిక్షం, ప్రేమ్‌సాగర్, రూతమ్మ, క్రాంతికుమార్, రమేష్, జానయ్య, శ్రీను, పోల శంకర్, జెస్లీనా, జాయిస్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీ సేవపై అవగాహన ఉండాలి

నల్లగొండ టూటౌన్ : వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛతా హీ సేవపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ అన్నారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని కేంద్రీయ విద్యాలయం, సెయింట్ ఆల్ఫోన్సెస్ స్కూల్‌లో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ శుభ్రత లేని కారణంగానే డెంగీ, చికున్‌గున్యా, సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, నాగరాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌కు కార్మికుల వినతి

నల్లగొండ టౌన్: పవర్‌లూమ్ కార్మికుల కూలీ రేట్ల పెంపు కోసం యజమానులతో సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు శుక్రవారం అసిస్టెంట్ లేబర్ కమిషనర్ అరుణకుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది మార్చి నెల వరకే ఒప్పందం గడువు ముగిసినా కూలీ రేట్ల పెంపునకు యజమానులు స్పందించడం లేదన్నారు. దండంపల్లి సత్తయ్య, గంజి నాగరాజు, సూరేపల్లి భద్రయ్య, పసునూరి యోగానందం, పెండెం బుచ్చిరాములు, దేవులపల్లి గిరిబాబు, నిమ్మనగోటి సైదులు తదితరులు ఉన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి


వెంకట్‌రెడ్డిని సన్మానిస్తున్న ఉద్యోగులు

నల్లగొండ టౌన్: పశు సంవర్ధక శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని జిల్లా ఇన్‌చార్జ్ పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జూలకంటి వెంకట్‌రెడ్డి అన్నారు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వెంకట్‌రెడ్డి, ఏడీఏ డా.ఖాద్రిని శుక్రవారం పశు సంవర్ధక శాఖ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతు ఉద్యోగులు ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యాలయ సూపరింటెండెంట్ రఫియుద్దీన్, సీనియర్ అసిస్టెంట్ అనిత, రేణుక, బాసిత్ అలీ, ఉద్యోగుల సంఘం గౌరవ సలహాదారుడు గుమ్మడవెల్లి శ్రీనివాస్, చిట్టిపోలు శ్రీనివాస్, టీఎన్‌జీఓ జిల్లా సంయుక్త కార్యదర్శి ధరావత్ సైదులు, రావుల రవిచందర్, ఎన్. రాహుల్, రామకోటి, కె. శ్రీకాంత్, కె.వేణు, సురేష్, నరేష్ పాల్గొన్నారు.

కొలిక్కి వచ్చిన గుడి నిర్మాణ సమస్య

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని ఆర్టీసీ డిపో సమీపంలో పూర్వ కాలం నుంచి కనకదుర్గ గుడి(దసరా గుడి) ఉండేది. రోడ్డు విస్తరణ పనుల్లో గుడికి సంబంధించిన కొద్దిపాటి స్థలాన్ని తొలగించారు. అనంతరం ఆర్టీసీ అధికారులు గుడి స్థలాన్ని పూర్తిగా తొలగించడంతో ఆర్టీసీ అధికారులపై గ్రామ పెద్దలు గతంలో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. త్వరలో దసరా పండుగ ఉండడంతో శుక్రవారం గుడి నిర్మాణానికి ఆ స్థలంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపన చేశారు. విషయం తెలియడంతో ఆర్టీసీ అధికారులు అక్కడికి చేరుకుని అడ్డుకున్నారు. ఇరు వర్గాల మధ్య వాగ్వాదం జరగడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. డీఎస్పీ శివరాంరెడ్డి, సీఐ నాగరాజు, ఆర్టీసీ ఆర్ఎం రాజశేఖర్, విజిలెన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, విజిలెన్స్ సెక్యూరిటీ ఆఫీసర్ మహంకాళి రాంమూర్తి, గ్రామ పెద్దలు చర్చించి గుడి నిర్మాణానికి స్థలం కేటాయించడంతో సమస్య కొలిక్కి వచ్చింది. ఈ సందర్భంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరకుండా ఎస్ఐ క్రాంతికుమార్ పోలీస్ సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహించారు.

కొనసాగుతున్న పోషణ మాసోత్సవాలు


కట్టంగూర్ : చెర్వుఅన్నారంలో అవగాహన కల్పిస్తున ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శారదారాణి


నార్కట్‌పల్లి : శాపల్లిలో ..

నార్కట్‌పల్లి : శాపల్లి, నెమ్మాని అంగన్‌వాడీ కేంద్రాల్లో కామినేని వైద్య కళాశాల బృందం ఆధ్వర్యంలో శుక్రవారం పోషక మాసోత్సవాలు నిర్వహించారు. కామినేని వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాబాసాహెబ్ కూడగి, వైద్య కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ కోలోనాల్ లూథర్, సీహెచ్ఓ శ్రీరాములు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజలి, అంగన్‌వాడీ టీచర్లు కరుణ, లలిత, రమాదేవి, దేవేంద్ర, పద్మ, సుశీల, రేణుక తదితరులు పాల్గొన్నారు.
శాలిగౌరారం : వల్లాల ఆదర్శ పాఠశాలలో పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సీడీపీఓ అశ్రు అంజుమ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భవాని, ప్రిన్సిపాల్ సంధ్యారాణి పాల్గొన్నారు.
కట్టంగూర్: చెర్వుఅన్నారం గ్రామంలో శుక్రవారం పోషణ అభియాణ్ నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శారదారాణి, అంగన్‌వాడీ టీచర్లు ఎస్ అరుణ, సీహెచ్ లలిత, ఆర్ సునిత పాల్గొన్నారు.

వివేకానంద మార్గంలో నడవాలి


విద్యార్థులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

నల్లగొండ టూటౌన్ : స్వామి వివేకానంద చూపిన మార్గంలో నడిచి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక కోమటిరెడ్డి ప్రతీక్ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించిన జిల్లా యువజన ఉత్సవాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో డీవైఎస్ఓ విష్ణుమూర్తిగౌడ్, డీఐఈఓ దస్రునాయక్, ప్రిన్సిపాల్ ధనమ్మ, ఒకేషనల్ కాలేజీ ప్రిన్సిపాల్ షీబా పాల్గొన్నారు.

వర్షానికి దెబ్బతిన్న పంట చేల పరిశీలన

చండూరు : వర్షాల కారణంగా చండూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నష్టపోయిన పత్తి, ఇతర పంటలు వేసిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయగౌడ్ కోరారు. చండూరు మండల పరిధిలోని నెర్మట గ్రామంలో దెబ్బతిన్న పత్తి చేలను శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో పరిశీలించి మాట్లాడారు. పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి బల్లం స్వామి, కొత్తపల్లి నరసింహ, ఉషయ్య, హనుమంతు, బుర్కల అంజయ్య, యాదయ్య, లింగాలు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.